ప్రజాజ్యోతి
శుక్రవారం 01 మే 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# కన్నుల పండుగ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం

పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

స్వామి వారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలను సమర్పించిన విప్



2

## పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవంలో ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి;**

పెద్దపల్లి మండలం,సబ్బితం గ్రామంలో శ్రీశ్రీశ్రీ. పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని ఘనంగా సత్కరించారు...ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

2

## అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత వాడలు

### కనీస వసతులు కరువు

### ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఏమవుతున్నట్లు?




**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో దళితవాడల్లో కనీస వసతులు .విద్యుత్. డ్రైనేజీ. తాగునీరు .రోడ్లు లేక అల్లాడుతున్నామని. దళిత వాడల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితవాడల్లో. డ్రైనేజీ లేక పోవడంతో .ప్రతి ఏట కురుస్తున్న వర్షాలకు. మురికి నీరు ఇండ్లలోకి చేరి. దుర్వాసన వెదజల్లగా. ఈగలు దోమలు వృద్ధి చెంది వాటి వల్ల ప్రాణాంతకరమైన టైఫాయిడ్ మలేరియా తదితర వ్యాధుల బారినపడి ఆసుపత్రుల్లో చేరి. శరీరకంగా ఆర్థికంగా తీవ్ర నష్టాలకు గురికావాల్సి వస్తుందని వాపోతున్నారు. నీటి కోసం వేసిన బోరింగులు .కొన్ని పని చేయక నీళ్ల కోసం తిప్పల తప్పడం లేదు .వాటిని బాగు చేయించడం లేదు .విద్యుత్ సమస్య అంత ఇంత కాదు. ఎక్కడో విద్యుత్ స్తంభం. ఆ స్తంభం నుండి ఇండ్లకు విద్యుత్ వైర్లు వేసుకుంటారు. గాలివానలకు విద్యుత్ తీగలు కదలడంతో. ఎప్పుడు కరెంటు ఉంటుందో .ఉండదో. ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

2

## పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి ప్రారంభం

### జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -30 ప్రజా జ్యోతి;**

పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి ప్రారంభం కానున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి ధికారి జి. శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి మార్చి 2026 పరీక్షల ఫలితాల అనంతరం ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించబడే SSC అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

2

## వన్యప్రాణుల రక్షణకు సమగ్ర చర్యలు



### వేసవిలో నీటి కొరత నివారణతో పాటు అగ్ని ప్రమాదాలపై అటవీశాఖ అప్రమత్తం

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :**

వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వన్యప్రాణులు నీటి కొరతతో ఇబ్బందులు పడకుండా చేయడమే కాకుండా అడవుల్లో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అటవీశాఖ సమగ్ర చర్యలు చేపడుతోంది. సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద పెద్దపల్లి జిల్లాలో అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

**నీటి వనరుల సమర్థ వినియోగం**

కాళేశ్వరం సర్కిల్ పరిధిలోని పెద్దపల్లి, మంథని రేంజ్‌లలో మొత్తం 5 సహజ నీటి వనరులు అందుబాటులో ఉండగా, 26 కృత్రిమ వాటర్ హోల్స్ ఏర్పాటు చేశారు. వీటిలో 31 నీటి గుంతలు పనిచేస్తుండగా, 26 చోట్ల నిరంతరం నీరు నింపుతూ వన్యప్రాణులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. అధికారులు పరిశీలించిన 31 నీటి వనరుల్లో ఎక్కడా నీటి కొరత కారణంగా జంతు మరణాలు సంభవించలేదు. అలాగే అక్రమ వేటకు సంబంధించిన ఉచ్చులు ఏవీ కనుగొనబడలేదు.

**అగ్ని ప్రమాదాలపై అప్రమత్త చర్యలు**

వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనేందుకు అడవుల్లో ఫైర్ లైన్స్ ఏర్పాటు చేసి, ప్రత్యేక బృందాలను నియమించి నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు.

2

## కన్నుల పండుగ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం

**వేములవాడ,ఏప్రిల్,30:ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణంలోని నాంపల్లి గుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది.వైశాఖ శుద్ధ చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలిరావడంతో గుట్ట అంతా భక్తి ప్రపత్తులతో మార్మోగిపోయింది. ఆలయాన్ని అత్యంత సుందరంగా పూలమాలలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అర్చకులు వేద మంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య స్వామివారి కల్యాణ క్రతువు శాస్త్రోక్తంగా కొనసాగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించి, భక్తిని చాటుకున్నారు.ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు ఎంతో ఆసక్తిగా వేచి చూడగా, కల్యాణం పూర్తయ్యాక స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. కల్యాణ వేడుక ముగిసిన తర్వాత, ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు శేష వస్త్రాలను ప్రదానం చేసి, స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నాంపల్లి గుట్టను భక్తులకు మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది పటిష్టమైన ఏర్పాట్లు చేశారని వారు ప్రశంసించారు..

## పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 5 నుండి జూన్ 12, 2026 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడతాయని, పరీక్షల నిర్వహణకు సమయం పరిమితంగా ఉన్నందున రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాలను వేచి చూడకుండా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయని, మార్చి 2026 SSC పరీక్షల్లో ఫెయిల్ అయినవారు, అలాగే 2015 CCE ప్యాటర్న్‌లో ఫెయిల్ అయిన అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు కావచ్చని తెలిపారు.అభ్యర్థులు తమ పరీక్ష ఫీజును సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆన్లైన్ (Cyber Treasury) ద్వారా చెల్లించాలని సూచించారు. పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియ ఏప్రిల్ 30 నుండి ప్రారంభమై మే 14వరకు కొనసాగుతుందని తెలిపారు.హెడ్ మాస్టర్లు eNR ను మే 15లోపు జిల్లా విద్యాశాఖ అధికారి కి సమర్పించాల్సి ఉంటుందని, జిల్లా విద్యాధికారులు NR ను మే 16లోపు ప్రభుత్వ పరీక్షల కార్యాలయానికి ఆన్లైన్ ద్వారా పంపించాలని పేర్కొన్నారు.ఆలస్య రుసుము రూపాయలు 50తో సంబంధిత సబ్జెక్టు పరీక్ష ప్రారంభానికి 2 రోజుల ముందు వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని, అభ్యర్థులు గడువులను కచ్చితంగా పాటించి సమయానికి ఫీజు చెల్లించి దరఖాస్తులు సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పది ఫలితాల్లో ఉత్తమ విద్యార్థులకు సన్మానం




**కొనరావుపేట, ఏప్రిల్. 30(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం సుద్దాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరీక్షలు ఏదైనా విద్యార్థులు పట్టుదలతో చదవాలనీ తెలిపారు. గ్రామానికి మన పాఠశాలకు గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ఏమాత్రం తగ్గకుండా విద్యార్థులు అధిక మార్కులతో ప్రభంజనం సృష్టించడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ జిన్న అనుష అనిల్ కుమార్, మానస శరత్, ఉప సర్పంచ్ సాయి, వార్డు సభ్యులు రమేష్ బాబు, విజయ్ కుమార్, ప్రణీత, భూమేష్ ,జనవ్వ, రవీందర్, రేగుల పరశురాములు, ఉపాధ్యాయులు గంగాధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత వాడలు

(మొదటి పేజీ తరువాయి)

వర్షాకాలంలో తీవ్ర గాలి వర్షాలకు విద్యుత్ నిలిచిపోయి ఇళ్లలోనికి విద్యుత్తు నిలిచిపోయి అంధకారంలో దళితులు అల్లాడని రోజులు లేకపోలేదు. దళిత వాడల అభివృద్ధికి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేస్తుంది .ఆ నిధులు దళితవాడల్లో అభివృద్ధికి సంబంధిత అధికారులు ప్రజాప్రతి నిధులు సక్రమంగా వినియోగించక .కనీస వసతులు .లేక అభివృద్ధికి ఆమడ దూరంలో అంధకారంలో దళితవాడలోని దళితులు కాలం వెళ్ళదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో దళిత సర్పంచులు ఉన్నప్పటికీ. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో పని చేయడం లేదు. నిధులన్నీ గ్రామ అభివృద్ధికి కేటాయిస్తూ దళితులైన బీసీలైన మరే కులాస్తులు సర్పంచ్ అయినా దళితవాడలను పట్టించుకోవడం లేదు. పర్యవేక్షించవలసిన సంబంధిత అధికారులు. ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న. దళిత వాడలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో గల దళిత వాడాలను సందర్శించి. అభివృద్ధి పనులు చేపట్టాలని. ప్రభుత్వం చర్య తీసుకొని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు



వెచ్చించాలని. దళితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.




## ఎస్ఎస్సి ఫలితాల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల అద్భుత ప్రతిభ

**సుల్తానాబాద్, ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి):** బుధవారం విడుదలైన ఎస్ఎస్సి ఫలితాల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు.మొత్తం 78 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించడం విశేషం. వీరిలో 70 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించడం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది. విద్యార్థుల్లో ఎ.సహస్ర 580 మార్కులతో ప్రథమ స్థానం, శ్రీవల్లి 578 మార్కులతో ద్వితీయ స్థానం, బ్లెస్సి 576 మార్కులతో తృతీయ స్థానం సాధించి ప్రతిభ చాటారు.ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం అమలు చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, ఆరిఫ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంటరానితనం నిర్మూలనకు అందరూ పాటుపడాలి

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** అంటరానితనం నిర్మూలనకు. అందరూ పాటుపడాలని. రెవెన్యూ ఇన్స్పెక్టర్ .వినోద్ సర్పంచ్ కొమురయ్యలు. ప్రజలకు సూచించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. పందిళ్ళ గ్రామంలో. గురువారం రోజున. అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. దళితవాడలను సందర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓ తిరుపతి. ఉప సర్పంచ్ దర్మల రవి .తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల రక్షణకు సమగ్ర చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి అగ్ని ప్రమాదం సంభవించినా వెంటనే అదుపులోకి తీసుకురావడానికి అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

**వన్యప్రాణులకు దాహార్తి నివారణ**

వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు సాసర్ ఫిక్స్ (నీటి పాత్రలు) ఏర్పాటు చేస్తూ అడవుల్లో నీటి లభ్యతను పెంచుతున్నారు. ఈ చర్యల వల్ల వేసవిలో వన్యప్రాణుల సంరక్షణకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.వేసవి కాలం ముగిసే వరకు ఇదే విధంగా అప్రమత్తంగా



పనిచేస్తూ అడవులు, వన్యప్రాణులను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని అటవీశాఖ అధికారులు స్పష్టం చేశారు.

**జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య**

వేసవి కాలంలో అటవీ సంపదతో పాటు వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. వన్యప్రాణులకు నీటి ఎద్దడి లేకుండా సాసర్ ఫీడ్స్ ఏర్పాటు చేస్తున్నాం. అగ్ని ప్రమాదాలు నివారించేందుకు ఫైర్ లైన్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక బృందాలతో పర్యవేక్షణ కొనసాగిస్తున్నాం. అడవి ప్రాంతాలకు సమీపంలోని వ్యవసాయ భూముల్లో వ్యర్థాలను కాల్చివేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ విషయంలో రైతులు సహకరించాలని కోరుతున్నాం" అని జిల్లా అటవీశాఖ అధికారి సిహెచ్ శివయ్య తెలిపారు

## బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి



**వేములవాడ,ఏప్రిల్,30:ప్రజా-జ్యోతి.** వేములవాడలో జనగణన 2027పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్ల శిక్షణ శిబిరం జనగణన 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, *సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్* డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఆఖరి రోజు శిక్షణ కొనసాగుతుండగా, చైర్మన్ పుల్కం రాజు జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి.. నమోదు చేయాలని, అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని, వార్డులలో కుటుంబాల వివరాల సేకరణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న కౌన్సిలర్లకు గాని వార్డ్ ఆఫీసర్లకు గాని మాకు గాని తెలుపగలరు. ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎలిమినేటర్స్, ట్రైనర్స్ ఏం.లక్ష్మణ్, తిరుపతి, టెక్నికల్ అసిస్టెంట్ రాకేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 5న జరిగే ఉద్యోగ సంఘాల దీక్షను విజయవంతం చేయండి



**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 30(ప్రజా-జ్యోతి):**ఉద్యోగుల డిమాండ్ ల సాధనలో భాగంగా మే 5న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే దీక్షను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యోగ జాక్ జిల్లా చైర్మన్ ఎలుసాని ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రటరీ సమర సేన్ గురువారం ఉపాధ్యాయ సంఘాలను కోరారు. పట్టణం లోని అర్బన్ బ్యాంక్ హాల్ లో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర ఉద్యోగ జాక్ నాయకులు, టీజీఇజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై మే 5 నాటి నిరసన దీక్ష కు జిల్లా లోని అన్ని ఉద్యోగులు, నాయకులతో సంపూర్ణంగా దీక్షలు నిర్వహించి విజయవంతం చేస్తామని ఈ సమావేశానికి టీజీవో, టీఎన్జీవో సయ్యద్ జబీ, రసూల్, సుదర్శన్, ఎండి. రియాజ్, శ్రీకాంత్, శేఖర్ ఉపాధ్యాయ, పెన్షనర్స్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా రైతులలో అవగాహన



**ఇల్లంతకుంట ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి)**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు సంయుక్తంగా గురువారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామంలో వానాకాలంలో చేసే సాగు పంటల పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ టి అరుణ్ బాబు మాట్లాడుతూ వరి, పత్తి మరియు మొక్కజొన్న పంటలలో యూరియా వాడకం తగ్గించాలని సూచించారు. యూరియా వాడకాన్ని తగ్గించుకోవడానికి రైతులు తమ పొలంలో జనుము మరియు జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువులను, జీవన ఎరువులను, సేంద్రీయ ఎరువులు వాడటం ద్వారా అవి పంట దిగుబడిని పెంచడమే కాకుండా భూమిని కూడా సారవంతం చేస్తాయని చెప్పారు. సాధారణంగా తెలంగాణలో వరి పంట 50 శాతానికి పైగా ఉండటం వలన ఇది భూమి సారవంతంని దెబ్బతీస్తుంది కాబట్టి రైతులు వరి పంటలకు బదులుగా పప్పు ధాన్యాలు వంటి పెసర, మినుమ, బొబ్బర్లు మరియు నూనె గింజలు వంటి కుసుమ, ప్రొద్దుతిరుగుడు, ఆముదము, ఆవాలు సోయాబీన్ వంటి పంటల వైపు వెళ్లాలని సూచించారు, ఇది రైతులకు లాభాన్ని ఇవ్వడమే కాకుండా భూమి ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందని చెప్పారు. రసాయనాలను అధిక మొత్తంలో కాకుండ అవసరమైన మేరకే వినియోగించాలని, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని తద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవాలని రైతులకు సూచించారు నీటి వినియోగం ఆరుతాడి డ్రిప్ ఇరిగేషన్ పద్ధతుల ద్వారా తగ్గించుకోవాలని తద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి జి. ప్రవీణ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు చెప్పిన పద్ధతులను రైతులు వానకాలంలో అవలంబించి సాగు ఖర్చులని తగ్గించుకుంటూ లాభాలను పొందాలని కోరారు వ్యవసాయ శాఖ వారు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబు జగజీవన్ రామ్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి అరుణ్ బాబు, మండల వ్యవసాయ అధికారి జి ప్రవీణ్ వ్యవసాయ విస్తరణ అధికారిని అర్చన గ్రామ సర్పంచ్ జుట్టు శేకర్ , ఉప సర్పంచ్ సింగిరెడ్డి మనోహర్ , కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రాకేష్, ధనుంజయ నాయక్ గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఎక్స్పోర్ట్, వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన



**చొప్పదండి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** వ్యవసాయ శాఖ చొప్పదండి డివిజన్ ఆధ్వర్యంలో గురువారం రామడుగు, చొప్పదండి ,గంగాధర మండల రైతులకు హైదరాబాద్ అగ్రికల్చర్ ప్రొడక్షన్ అండ్ ఎక్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారు అగ్రికల్చర్ వ్యవసాయ ఉత్పత్తిలో ఎక్స్పోర్ట్, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తుల గురించి అవగాహన కల్పించారు. ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ వాటి అభివృద్ధి ఎలా ఉండాలి అనేదాని గురించి వివరించారు. డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శని ఆత్మ బ్లాక్ ఫార్మర్ అడ్వైజర్ కమిటీ మెంబర్లకు ఆత్మ ముఖ్య ఉద్దేశం, ఆత్మ తరుపున ఎలాంటి ప్రోగ్రామ్ లు చేయాలో తెలియజేశారు. రైతులు వరి పంటనే కాకుండా పంట మార్పిడి చేసి వివిధ రకాల పంటలు అయిన పప్పు దినుసులు, నూనె గింజ పంటల సాగు చేసుకోవాలని పేర్కొన్నారు. ఉద్యాన అధికారి రోహిత్ ఆయిల్ పాము సాగు విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో చొప్పదండి మండల వ్యవసాయ అధికారి మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఆత్మ బి.ఎఫ్.ఎస్.సి చైర్మన్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పాలకవర్గం చే ఆత్మీయ సన్మానం.

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎంశ్రీ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాచర్ల బొప్పాపూర్ సర్పంచి పాలకవర్గం గ్రామపంచాయతీ ఆఫీస్ లో విద్యార్థులకు ఘన ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు .ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులకు సంజన 565, వర్షిని 565 హారిక 559 హరిణి 555 శ్రవణ్ తేజ 554 రక్షిత 554 సంతోష్ ని 553 వారిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ,ఉపసర్పంచి పాలకవర్గం పాఠశాల ప్ర

## ఆర్ టి సి ని ప్రభుత్వంలో విలీనం
# చరిత్రత్మక నిర్ణయం



**వేములవాడ,ఏప్రిల్,30:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో గురు వారం రోజున వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అలాగే వేములవాడ అభివృద్ధి ప్రాధాత, ప్రజల ఆశీర్వాదం పొందిన మన అందరి ప్రియతమ నాయకుడు ఆది సీనన్న కు పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ఇది ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో కొత్త ఆశలు నింపిందని తెలిపారు. అంతేకాకుండా పిఆర్సీని 11 శాతానికి పెంచడం ద్వారా ప్రభుత్వం కార్మికుల పట్ల తన నిబద్ధతను చాటిందని అన్నారు.కార్మికుల హక్కులను గౌరవిస్తూ, వారి సంక్షేమాన్ని కాపాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు నిజమైన ప్రజా పాలనకు నిదర్శనమని అన్నారు. ఆర్టీసీ కార్మికులను అండగా నిలబెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గర్వంగా తెలిపారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర విప్ ఆది శీనన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మురళి, సాగర్, శ్రీనివాస్, రూలర్ మండల అధ్యక్షుడు రోమల ప్రవీణ్, అర్బన్ ఉపాధ్యక్షుడు తిరుపతి, మైనార్టీ పాషా, వినయ్ గౌడ్, శశి కుమార్, ,ఇర్ఫాన్, రాజేందర్, నవీన్, ఖాన్, మ్యాధారి సన్నీ , అశోక్, , ఆర్టీసీ కార్మికులు, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**గంగాధర ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి)** మండలంలోని చెర్లపల్లి (ఆర్) గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య గురువారం మజ్జిగ, మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ఉండటానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు కనుకయ్య తెలిపారు. ఎండ వేడిమి నుంచి తట్టుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కూలీలకు సూచించారు. . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరళ్ళ అయిలయ్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నరసింహ జయంతి



**వేములవాడ,ఏప్రిల్, 30 :ప్రజా జ్యోతి.** హిరణ్య కాశ్యపుడు మూడులో కలనుముప్పుతిప్పలుపెట్టుచు ఋషులును శ్రీహరి భక్తులును ఎన్నో వేధింపులుకు గురిచేయగా శ్రీమహావిష్ణువు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిగా (వైశాఖ శుక్ల చతుర్దశి) రోజున అవతరణ దినమే మన ము నరసింహజయంతిగా జరు పుకుంటున్నాము హిరణ్యకశిపుడు తన కుమారుడైనటువంటి భక్త ప్రహ్లాదుని నానా రకాల హింసలకు గురిచేసి నారా యణ యొక్క భజనను సంకీర్తన ను ఆపవలెనని ఎన్నో రకాల క ష్టాల గురి చేసిన భక్త ప్రహ్లాదుడు నారాయణ జపంతోని జీవితాన్ని సార్థకం చేసుకున్నాడు హిరణ్యకశిపుడు ఎక్కడున్నాడు రా నీహరి చూపించమనగా ఇం దుగలడు అందులేడని సందేహ ము వలదు చక్రీసర్వోపగతుండు ఎందెందు వెతికినా అందదే గల డు అని చెప్పగా నీ హరి ఈ స్తంభము నందుగలడా అని అడగగా అవును అందుగలడు ప్రహ్లాదుడు అని చెప్పగా తన వద్దనున్న గద తోని స్తంభమును కొట్టగా స్తంభం నుండి మానవసింహా కలిసిన ఆకారంతో దిక్కులు పెక్కటిల్ల సింహగర్జనలతో నర్సింహాస్వామి వైశాఖ శుక్ల చతుర్దశి రోజున పగలు కాకుండా రాత్రి కాకుండా సా యంత్రం సంధ్యా సమయంలో బయటకు వచ్చి హిరణ్యకాశ్యపు ని చేతులతో ఎత్తుకొని దార్వజ గడప మీద కూర్చుండి చీల్చి సం హారం చేసిన రోజునే నృసింమ జయంతి పండుగ జరుపుకుంటు న్నాం ఈరోజు స్వామివారిభక్తులు ఉపవాసం ఉండి సాయంత్రం నర సింహ కవచం పటిస్తూపూజచేసి స్వా మివారికి పానకం వడపప్పు సమర్పిస్తారుపవిత్రమైనరోజుస్వామిని దర్శించుకుని ఎల్లవేళలా కా పాడమని వేడుకుంటారు



## పెద్దమ్మ తల్లి జాతర కార్యక్రమంలో పాల్గొన్న
# మాజీ ఎం ఎల్ ఏ రసమయి

**ఇల్లంతకుంట ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గలిపెల్లి గ్రామంలో గురువారం రోజు పెద్దమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది ఈ జాతరకు మానకొండూర్ మాజీ ఎం ఎల్ ఏ రసమయి బాలకిషన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బద్దం శేకర్ రెడ్డి ఆలయకమిటీ సభ్యులు రసమయి బాలకిషన్ ను సన్మానించారు ఇల్లంతకుంట మండలం కేంద్రంలో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు సిద్దం వేణు సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి ఒళ్లలా ప్రభాకర్ గౌడుగు తిరుపతి గోడిషేలా జితేందర్ గౌడ్ దేవేందర్ రెడ్డి రవీంద్ర శ్రీనివాస్ ప్రశాంత్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ కిషన్ నరేష్ వేణు ముత్యం తదితరులు పాల్గొన్నారు



## కొలిమికుంటలో పౌరహక్కుల దినోత్సవం

**చొప్పదండి, ఏప్రిల్ 30 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం కొలిమికుంట లో గురువారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ తిరుపతి అధ్యక్షతన నిర్వహించిన పలువురు మాట్లాడారు. . ఎక్కడా కూడా అంటరానితనం, అసమానతలు లేకుండా మానవులంతా ఒక్కటే అనే విధంగా ముందుకు వెళ్తామని చెప్పారు. కార్యక్రమం లో ఎంపీడీవో వేణు గోపాలరావు, కార్యదర్శి రాజశేఖర్, గ్రామ పాలన అధికారి వనిత, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంబేద్కర్ సంఘ నాయకులు, అంగన్వాడి టీచర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.




## గురుకుల విద్యార్థులకు మంత్రి అడ్లూరి సన్మానం

**ఇల్లంతకుంటఏప్రిల్30(ప్రజాజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న మందాడి హని అనే విద్యార్థిని నిన్న వెలువడిన పదోతరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచి సోసైటీ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించగా ఈ విశిష్ట విజయాన్ని గుర్తిస్తూ గురువారం రోజు సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, గురుకుల విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మందాడి హని సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లితండ్రులు పాల్గొన్నారు




## పది ఫలితాల్లో అక్షర విద్యార్థుల విజయకేతనం

**రామడుగు, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి)** :పదవ తరగతి ఫలితాల్లో రామడుగు మండలం గోపాల్ రావు పేట అక్షర పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునీందర్ అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ పరీక్షలు ఏదైనా విద్యార్థులు పట్టుదలతో చదువుతున్నారని ఉన్నారు. అలాగే పదవ తరగతి ఫలితాలలో కొలిపాక మధుమిత 589, ఏగుర్ల హర్షిని 586, శ్రీరామోజు శ్రీజ 581,మేడావరపు నీతువచన్ 574 మార్కులు సాధించి నియోజకవర్గంలోని టాప్ స్థాయిలో నిలవడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. అలాగే 550 పైగా 24 మందికి వచ్చాయని,500 లకు పైగా 69 మంది విద్యార్థులకు వచ్చాయని అన్నారు.ఇంతటి ఘన విజయం సాధించిన ఉపాధ్యాయ బృందానికి,తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎస్సెస్సీ ఫలితాల్లో విద్యార్థుల ఘన విజయం

**రామడుగు,ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి)**

రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటినట్లు స్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. నిట్టు సంజన 568 మార్కులు సాధించి స్కూల్ టాపర్గా నిలవగా అన్నామల శృతి 565,నెల్లి ఐశ్వర్య 559,మొగుళ్ల పూజిత 559, పెరుమాండ్ల భువనచందన 557,బొల్ల బత్తిని అక్షిత్ 551 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. 26 మంది విద్యార్థుల్లో 20 మంది 500ల మార్కులకు పైగా మార్కులు సాధించారని,తమ స్కూల్ విద్యార్థులు ఏటా పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత పొందినట్లు వివరించారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్,కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం,టీచర్స్ అభినందించారు.

# నారాయణపూర్ పౌర హక్కుల దినోత్సవం




**గంగాధర ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి)** మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గురువారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ దీకొండ బాబలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించరు. ఈ సమావేశంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో దమ్మని రాము, ఎస్ఐ బి. వంశీకృష్ణ, ఏపీఎం కుమార్, గిర్ధవార్ బి. రజినీకాంత్ రెడ్డి, మండల అంబెడ్కర్ సంఘం అధ్యక్షుడు గంగాధర్ ప్రవీణ్ నాయకులు ధ్యావా శ్రీనివాస్, గ్రామ పెద్దలు ధీకొండ మధు, చిలుముల రాజయ్య, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి : తహశీల్దార్ అంబటి రజిత***

నారాయణ పూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవనికి హాజరైనతహశీల్దార్ అంబటి రజిత మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఎక్కడా కూడా అంటరానితనం, అసమానతలు లేకుండా మానవులంతా ఒక్కటే అనే దృక్పథంతో ముందుకు సాగాలన్నారు.

***అంటరానితనాన్ని నిర్మూలించాలి: ఎంపీడీవో దమ్మని రాము***

అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో దమ్మని రాము పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని కోరారు.

**చట్టాలు అందరికీ సమానం: ఎస్ఐ**

చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే సమస్యల్లో ఉన్న వారికి న్యాయం చేసేందుకు వీలుంటుందని ఎస్ఐ బి. వంశీ కృష్ణ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు దాటినా నేటికి ప్రజల్లో చైతన్యం రాలేదని అన్నారు. సమాజంలో చట్టాలు అందరికీ సమానమన్నారు.

**చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: గంగాధర ప్రవీణ్***

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని గంగాధర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గంగాధర ప్రవీణ్ అన్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ...సమాజంలో ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లాగా కలిసి ఉండాలన్నారు. పౌరులకు ఉన్న హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనాన్ని పూర్తిగా భారత దేశంలో నిషేధించారని, ప్రతి పౌరుడు సమాన హక్కులు, గౌరవంతో జీవించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామంలో కులం, మతం అనే తేడా లేకుండా అందరూ కలిసి మెలసి జీవించాలని ఆమె సూచించారు.




## చౌడాలమ్మ విగ్రహ ప్రతిష్టకు ఎం ఎల్ ఏ కి ఆహ్వానం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి) రాజన్న** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెల్జీపురం గ్రామంలో నిర్వహించనున్న శ్రీ చౌడాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణను వెల్జీపురం యాదవ సంఘం సభ్యులు గురువారం రోజు ఎం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నవీన్ కుమార్మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ రెడ్డికాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్ల కమిటీ శంకర్ యాదవ్కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు స్వామి రెడ్డియాదవ సంఘం అధ్యక్షులు నరిగే శ్రీనివాస్ యాదవ్ఉపాధ్యక్షులు సలేంద్రి ఆనంద్ సంఘం సభ్యులుజక్కుల శ్రీనివాస్ యాదవ్బుర్ర రాజయ్య యాదవ్బుర్ర చంద్రయ్య యాదవ్జక్కుల సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

## సెన్సెస్ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా అధికారి

**చొప్పదండి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సెన్సెస్ శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ సెన్సెస్ అధికారి కృష్ణారావు గురువారం సందర్శించారు. కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి సెన్సెస్ నమోదు ప్రక్రియ చేపట్టారని తెలిపారు. సెన్సెస్ నమోదు ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతుందని, ఈ రిపోర్ట్ ఆధారంగా వచ్చే పది సంవత్సరాలు పాలన, ప్రణాళికలు రూపొందించవచ్చని అన్నారు. సెన్సెస్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని, ప్రజలకు స్వీయ నమోదు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రశాంత్, టిపిఓ తిరుపతమ్మ, జూనియర్ సహాయకులు రవీందర్, టెక్నికల్ అసిస్టెంట్ అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.కో ఆప్షన్ పదవులకు 13 దరఖాస్తులుమున్సిపల్ కో ఆప్షన్ పదవులకు 13 దరఖాస్తులు వచ్చాయని కమిషనర్ మనోహర్ తెలిపారు. ఈనెల 23న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించగా ఈ నెల 30 వరకు ఈ దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.





## ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి

**డిఆర్డీవో రఘువరణ్***

**రాయికల్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** గ్రామాల్లో చేపట్టే ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని జగిత్యాల డిఆర్డీవో రఘువరణ్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని రాజనగర్ గ్రామంలో ఖండిత కంధకాల పనులు, గ్రామ వన నర్సరీ, గ్రామైఖ్య సంఘం భవన నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు.పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం కూలీలు పనులు చేసి ప్రభుత్వం ఇస్తున్న వేతనం పొందాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 6 గంటల వరకు పనుల్లోకి రావాలని అన్నారు.,సర్పంచ్ భారతపు రాజేష్,ఏపీవో దివ్య, టెక్నికల్ అసిస్టెంట్లు విజయ్,రాజేందర్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచలం,ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి కట్టలు దగ్ధం



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గంగమ్మ గుడి వద్ద గడ్డి కట్టలతో వెళ్తున్న ట్రాక్టరకు విద్యుత్ వైర్లు తాకి గడ్డి కట్టలు దగ్ధమైనవి దాదాపు 30 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్టు స్థానికులు తెలిపారు.

## విద్యార్థుల ప్రతిభకు సన్మానం



**కొడిమ్యాల,ఏప్రిల్ 30,(ప్రజాజ్యోతి ):** మండలంలోని హిమ్మత్ రావుపేట గ్రామానికి చెందిన విద్యార్థులు గుండేటి అనుదీప్ పదో తరగతి పరీక్షల్లో 567 మార్కులు సాధించి మండలంలోనే ద్వితీయ స్థానం పొందగా, సలేంద్ర రేవతి ఇంటర్ మొదటి సంవత్సరం గురుకుల పాఠశాలలో 479 మార్కులు సాధించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పుణుగోటి కృష్ణారావు విద్యార్థులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల మధ్య తల్లిదండ్రులు విదేశాల్లో ఉన్నప్పటికీ పిల్లలు ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ



**ఇల్లంతకుంట ఏప్రిల్ 30(ప్రజా-జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు బండారి శ్రీకాంత్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను గురువారం నాడు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ పరామర్శించారు. శ్రీకాంత్ కుటుంబానికి బీ ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు .

# ఘనంగా నరసింహస్వామి జయంతి ఉత్సవాలు



**ఇల్లందకుంట ఏప్రిల్ 30 (ప్రజా-జ్యోతి):**ఇల్లందకుంట మండలం చిన్న కోమటిపల్లి గ్రామంలోని స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం శ్రీ నరసింహస్వామి జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా సాగాయి.జయంతి సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకంతో పాటు నవవిధ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి స్వామివారిని విశేష అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. భక్తులకు దివ్యదర్శనం కల్పించగా, తరువాత తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వీకరించిన భక్తులతో పాటు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం పరిసరాలు భక్తులతో కళకళలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఆకతాయిలకు అడ్డాగా మహిళా సమైక్య భవనం



**ఎండపల్లి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనం అక్రమ కార్యకలాపాలకు అడ్డాగా మారింది. భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం, గేటు లేని పరిస్థితి కారణంగా రాత్రి వేళల్లో ఆకతాయిలకు ఇది సురక్షితమైన ఆశ్రయంగా మారుతోంది. ప్రతిరోజూ రాత్రివేళల్లో భవనం ప్రాంగణంలో ఆకతాయిల కార్యకలాపాలు జరగడం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది. తాగిన మందు. సీసాలను అక్కడే పగలగొట్టిన ఘటనలు, భవనం కు సంబంధించిన వస్తువులను ధ్వంసం చేయడం వంటివి చోటు చేసుకున్నాయి.ఈ విషయం పై ఉన్నతాధికారులు స్పందించి. వెంటనే మహిళా సమైక్య భవనానికి ప్రహరీ నిర్మించి, గేటు ఏర్పాటు చేసి రాత్రివేళల్లో పోలీస్ గస్తీ నిర్వహించాలని ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు,



# పౌర హక్కులపై అవగాహన

**ఎండపల్లి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :**రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి లో గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ,రెవెన్యూ పరిశీలకులు అన్వేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఈ సాయి కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారి మహ్మద్ అఫ్సర్, సీఆర్పీ రాజమణి, లైన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, పశు సంవర్ధక శాఖ నుండి రాజేందర్, వ్యవసాయ విస్తరణ అధికారిని లావణ్య సేర్ప్ సిసి మురళి, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ఏఎన్ఎం విజయలక్ష్మి, వివో ఏ కల్పన, ఉపాధి హామీ సహాయకులు శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ అశోక్ ఉప సర్పంచ్ మెరుగు జానీ, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు,



# రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు,కార్యక్రమం

**ఎండపల్లి, ఏప్రిల్ 30,ప్రజా జ్యోతి,** మండలంలోని గొడిసెలపేట రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్.స్పందన బట్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, పచ్చిరొట్ట పంటల సాగు, నేల ఆరోగ్యం ,అలాగే వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నటం వంటి వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పించటం జరిగింది.. అలాగే మండల వ్యవసాయధికారి కె. మహేష్ మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్న వరి రకాల అయిన బిపిటి 5204, ఆర్ ఎన్ ఆర్ 15048, కె ఎన్ ఎం 1638, జె జి ఎల్ 1798 జై శ్రీరామ్ , హెచ్ ఎం టి వంగడాలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్చన ,బి. సందీప్,వంశీ, అభిగ్న (టీచింగ్ అసోసియేట్), సర్పంచ్ అమృత, గాధం భాస్కర్ ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.



**ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించిన సర్పంచ్**

**గొల్లపెల్లి ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండలం వెంగాళాపూర్ గ్రామ ఉపాధి కూలి వాళ్లకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసిన సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కూలిపనులు చేస్తున్న కార్మికులకు ఉపశమనం కల్పించేందుకు గ్రామ సర్పంచ్ ముందుకొచ్చారు గ్రామ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తీవ్ర ఎండల కారణంగా కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీరు మజ్జిగ వంటి అందించడం చాలా అవసరమని పేర్కొన్నారు గ్రామంలో పనిచేస్తున్న ప్రతి ఉపాధి కూలీకి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కూలీలు సర్పంచ్ చేసిన ఈ కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగించాలని వారు కోరారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనుగంటి గంగన్న గుర్రం మహేష్ గౌడ్ రంగు వినోద్ గౌడ్ మామిడిపెల్లి లింగన్న చెర్ల గంగయ్య రేగుంట విజేయ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## మంత్రి అడ్లూరి చొరవ తో .20000 ఆర్థిక భరోసా

**ఎండపల్లి, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి:** ఎండపల్లి మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో సంఘ మల్లవ్వ మృతి చెందగా వారి కుటుంబానికి సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో పిసిసి కార్యవర్గ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి,గురువారం రోజున మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 20000 రూపాయల ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తిరుపతి, రాంరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, రమేష్ ప్రవీణ్ శెట్టి రమేష్గాజుల విజయ్ జితేందర్, మంతెన లక్ష్మణ్ బాల్లింగు గౌడ్ శంకర్ అశోకు శీను సత్యనారాయణ రావు రఘు దేవి రవీందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# పులి వెంకట్ బాధ్యతలు స్వీకరణ



**ఇల్లందకుంట, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి-):**జమ్మికుంట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసిన సీఐ లక్ష్మీనారాయణ బదిలీపై వెళ్లగా, కొత్తగా సీఐగా నియమితులైన పులి వెంకట్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి వివరించాలని సూచించారు. ప్రజలతో పోలీసుల సమన్వయం ఉంటేనే శాంతి భద్రతలు కాపాడగలమని పేర్కొన్నారు.ప్రాంతంలో చట్టవ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు




# మాచాపూర్‌లో సివిల్ రైట్స్ డే

**మేడిపల్లి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా మాచాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన పొందింది. గౌరవ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గారి ఆదేశాల మేరకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి పాల్గొని ఆంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని హెచ్చరించారు. డ్రగ్స్ వలన ఆరోగ్యం, కుటుంబం, సమాజం పై పడే తీవ్ర ప్రభావాలను వివరించారు.అలాగే ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాలు, ఆన్లైన్ ఫ్రాడ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయకూడదని, తెలియని కాల్స్‌కు వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని తెలిపారు.ఇక రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు.

# పదిలో మెరిసిన విద్యార్థినికి సన్మానం



**ఎండపల్లి ,ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి,**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దర్శనాల లక్ష్మణ్ కూతురు దర్శనాల అనుప్రియ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించినందుకు మాజీ ఉప సర్పంచ్ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి దర్శనాల అనుప్రియ ను గురువారం రోజున వారి నివాసంలో శాలువాతో సన్మానించారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల మార్గదర్శనం



**కొడిమ్యాల, ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి -):**మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతులకు అవగాహన కల్పించారు.డా. ఎన్ సంధ్య కిషోర్ సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి, వరి రకాలపై వివరించగా, డా. ఎన్ సాయినాథ్ ఎరువుల వినియోగం, పురుగు మందుల వాడకం, విత్తన శుద్ధి అంశాలపై సూచనలు ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలపాలని సూచించారు. సర్పంచ్ జీవన్ సాగుపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.




## పదవీవిరమణ పోలీసులకు ఆత్మీయ వీడ్కోలు

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 30,ప్రజాజ్యోతి:**కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవీవిరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులకు గురువారం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై ఏ. సత్యనారాయణ,సిఎస్‌బీ ఎస్సై డి.శ్రీనివాస్, ఏఆర్ విభాగానికి చెందిన సర్ధార్ భగవాన్ సింగ్, మానకొండూరు పోలీస్ స్టేషన్ ఏఎస్సై ఖాజా జమాలుద్దీన్, ఏఆర్ విభాగం ఏఆర్ఎస్సై పి. లక్ష్మయ్య, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్సై హెచ్. వెంకటరమణ,ఏఆర్ అటాచ్‌డ్ హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి పదవీ విరమణ పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ వెంకటరమణ,పదవీ విరమణ పొందిన అధికారులను పూలమాలలు వేసి,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (సంక్షేమం) కిరణ్ కుమార్,కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడి సురేందర్,ఆర్ఎస్సై తిరుపతి,ఇతర అధికారులు,సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,



## తెలంగాణ రక్షణ సేన పార్టీ గుర్తింపు ఇచ్చినందుకు కేంద్ర ఎన్నికలు సంఘము కృతజ్ఞత లు

**వేములవాడ,ఏప్రిల్,30:ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణంలో వేముల వాడ టి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షు డు తోట కనకయ్య మాట్లాడుచు తెలంగాణ కొరకు తెలంగాణ జా గృతి ని ఏర్పాటు చేసి జనంలో ఒ కరు అయిన కవితమ్మ దర్మం గా పార్టీని స్థాపించి కొన్ని రోజులకే వి జయం సాధించడం తెలంగాణ ప్ర జలఅదృష్టంగాభావిస్తున్నాంకేంద్ర ఎన్నికల సంఘముకుకృతజ్ఞతలు తెలియజేయుచున్నాముటీఆర్ఎస్ పేరును అధికారికం గా కల్వకుంట్ల కవితకు ఇచ్చిన కేంద్ర ఎ న్నికల సంఘంటీఆర్ఎస్ పార్టీకి సీఈసీఆమోదముద్రఅధికారికం ఆమోదంతెలిపిన సీఈసీ ఈనెల 25న మేడ్చల్లోని అద్వయ కన్వే షన్ లో టీఆర్ఎస్ పార్టీపేరు ప్రకటించినకల్వకుంట్లకవితతెలంగాణ రక్షణసేనపేరునుఆమోదించిన కేంద్రఎన్నికలసంఘంబంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో పార్టీకి అనుమతి ఇస్తూ లేఖఅందజేసిన అధికారులుకు తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు అందరం ఋణ పడి ఉంటామని అన్నారు

## ఇందిరమ్మ ఇంటికి ఎమ్మెల్యే భూమిపూజ



**తిమ్మాపూర్ ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి )**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో వంగర కనకలక్ష్మీ అనే లబ్ధిదారుకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. బిల్లుల విషయంలో ఆందోళన చెందవద్దన్నారు. దశల వారీ బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోదారి తిరుపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు నోముల అనిల్ కుమార్, గోదారి రాజమల్లు, ఇనుకొండ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీనృసింహస్వామి స్వామివారి తిరుకళ్యాణం

**స్వామి వారి సన్నిధిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మారం,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి న్యూస్):**ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుకళ్యాణోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయంలో నిత్యారాధన కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం గ్రామ ప్రజలు,భక్తులు స్వామివారిని ఊరేగింపుగా తీసుకువచ్చి కళ్యాణ మండపానికి ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయ వాద్యగోష్ఠులతో సాగిన ఈ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది.శ్రీహరి మౌన స్వామి (రోటి గూడెం) ఆధ్వర్యంలో 18 కుండలతో గీత పారాయణ హోమం ఘనంగా నిర్వహించారు. మాలధారణ చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో హోమంలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పరిపుష్టం చేశారు.ఆలయ అర్చకులు బైరి హరీశాచార్య, నాగరాజు శ్రీనివాసాచార్య, నాగరాజు మహేంద్రాచార్యల చేత స్వామివారి తిరుకళ్యాణం శాస్త్రోక్తంగా జరగగా,ఈ వేడుకను తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.కళ్యాణోత్సవం సందర్భంగా హోమం, హారతి,మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు భోజన సదుపాయం కల్పించారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.భక్తుల హర్షధ్వానాలు, మంత్రోచ్చారణల మధ్య సాగిన గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పి, భక్తులకు మరపురాని అనుభూతిని కలిగించింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేన్నేని నర్సింగరావు, మేడారం సింగిల్ విండో మాజీ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి,మేన్నేని. వెంకటేశ్వరరావు, రాంబాబు,గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్,నాయకంపల్లి తండా శైనేని రవి,ఉప సర్పంచ్ పూసాల మల్లేశం,మాజీ సర్పంచ్ బద్దం సుజాత రవీందర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి,నీలం నర్సయ్య,,బద్దం నరసింహ రెడ్డి,బద్దం తిరుపతి రెడ్డి,నోముల రాజిరెడ్డి,ఏధుల్ల. అంజయ్య,గూడూరి లక్ష్మణ్,కోయడ రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్,బుచ్చిరెడ్డి అలాగే వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు,మహిళలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రస్థాయికీ మూడు స్టడీ ప్రాజెక్టులుకు ఎంపికైన విద్యార్థులు



**గంభీరావుపేట ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం రోజున ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సి సి ఈ వారి ఆదేశానుసారంగా జిజ్ఞాస స్టూడెంట్ ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికైనాయి. ఇంగ్లీష్ ,కెమిస్ట్రీ, మరియు బోటనీ సబ్జెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ .వి. విజయలక్ష్మి విద్యార్థులను అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ మూడు సబ్జెక్టులో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పోటీపడి ప్రథమ, ద్వితీయ, మరియు తృతీయ బహుమతులను అందుకోవటం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారుప్రిన్సిపల్ డాక్టర్.ఎం. ప్రభాకర్, డాక్టర్. వై.ఆంజనేయులు,డాక్టర్. జె.శ్రావణ్ కుమార్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్ ఆదివిష్ణు, డాక్టర్.కె.వి. బిక్షమయ్య, మనోహర్,శ్రీనివాస్ కృష్ణ ప్రసాద్ మహేష్, భార్గవి, దీపిక, తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్లిష్ట శస్త్ర చికిత్స విజయవంతం




**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు కేంద్రంగా మారుతోంది. పట్టణానికి చెందిన 28 సంవత్సరాల మహిళ గత నెల కాలిన గాయాలతో ఆసుపత్రికి చేరగా, వెంటనే స్పందించిన సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సూచనల మేరకు వైద్య బృందం ప్రాథమిక చికిత్స అందించింది. మొదట రెండు రోజుల పాటు ఆసుపత్రిలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక ఆధ్వర్యంలో చికిత్స చేసి, అనంతరం మెరుగైన ప్లాస్టిక్ సర్జరీ కోసం హయ్యర్ సెంటర్‌కు తరలించారు. అక్కడి నుంచి పేషెంట్ ఆరోగ్యం మెరుగుపడిన తరువాత తిరిగి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గత 15 రోజులుగా చికిత్స కొనసాగింది.ఈ నేపథ్యంలో ఈరోజు ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ అశోక్ రెడ్డి స్కిన్ గ్రాఫ్టింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి శస్త్రచికిత్స జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈ శస్త్రచికిత్సలో ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ అశోక్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, అనేస్థెటిస్ట్ డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. వైద్య బృందాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అభినందించారు.అనంతరం డాక్టర్ అశోక్ రెడ్డిని ఆసుపత్రి వైద్య సిబ్బంది సన్మానించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**గంభీరావుపేట ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి);**ప్రజలు మెచ్చే మంచి పనులు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు. గురువారం రోజున గంభీరావుపేట మండలం శ్రీ గాద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాన్ని పర్ష హన్మాండ్లు ప్రారంభించారు, లబ్ధిదారులకు సారె చేరే లను అందజేశారు,ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ , రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతల మంజూరు అయినాయని ప్రత్యేకంగా కొన్ని మంజూరు అవుతున్నాయని, రెండో విడతలో మరో నాలుగు లక్షల ఇండ్లు మంజూరు కాబోతున్నాయని అన్నారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం ,200 యూనిట్ల లోపు వరకు ఉచిత కరెంటు బిల్లు, తెల్ల రేషన్ కార్డుల మంజూరు, రైతు రుణమాఫీ, రైతు భరోసా వ ఇక మిగిలింది కొత్త పెన్షన్స్ అని అవి కూడా లక్ష మందికి కొత్త పెన్షన్స్ మంజూరు కానున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సుద్దాల అనిత గణేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందెల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వేముల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పర్ష శ్రీనివాస్, గౌరినేని శ్రావణ్ రావు,వేముల యాద గౌడ్, కత్తుల బాబు, పర్ష నరసింహులు, సుద్దాల గణేష్, సుద్దాల అనిత, సుద్దాల బుచ్చమ్మ,సుద్దాల మల్లేశం, సుద్దాల అజయ్, సుద్దాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు ప్రజాప్రతినిధులు అధికారులు వెళ్లి ఎండ దెబ్బ నుంచి నివారణ మార్గాలు వివరించిన అనంతరం ఆశా వర్కర్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఉపాధి హామీ పథకం లో జరుగుతున్న పనుల గురించి ఉపాధి హామీ కూలీల భాగస్వామ్యం పై వివరించిన అనంతరం గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, హరిదాస్ నగర్ గ్రామ సర్పంచ్ చిర్రామ్ నాగరాజులు మజ్జిగ పంపిణీ చేశారు .మండల ఎంపీడీవో సత్తయ్య ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లో పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# క్లిష్ట శస్త్ర చికిత్సలో మరో విజయాన్ని సాధించిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు నిలయంగా మారుతూ మరో విజయాన్ని నమోదు చేసింది. మంథని పట్టణానికి చెందిన 29 ఏళ్ల యువకుడు ఈ నెల 16వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. బైక్‌పై వెళ్తూ డివైడర్‌ను ఢీకొనడంతో అతని కుడి చేయి తీవ్రంగా దెబ్బతిని, అధిక రక్తస్రావం జరిగింది.ప్రమాదం అనంతరం యువకుడు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా, వెంటనే స్పందించిన ఆయన బాధితుడిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. హుటాహుటిన జనరల్ సర్జన్ డాక్టర్ విష్ణు చంద్రికను పిలిపించి, లోతైన గాయాలకు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి రక్తస్రావాన్ని నియంత్రించారు.తదుపరి సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కంది శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వినయ్, మత్తు వైద్యురాలు డాక్టర్ భవాని కలిసి సుమారు మూడు గంటల పాటు కండరాలు, నరాలు, రక్తనాళాలను అత్యంత నైపుణ్యంతో పునరుద్ధరించే శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు.చికిత్స అనంతరం యువకుడు పూర్తిగా కోలుకోవడంతో నిన్న డిశ్చార్జ్ చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వైద్య బృందాన్ని అభినందించారు.





## పది లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 20 వేల పారితోషకం

**కొనరావుపేట, ఏప్రిల్.30(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన జలగం తిరుపతిరావు, ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు నగదు పారితోషకం అందజేశారు. పి రేవంత్ ,527 మార్కులు సాధించగా పది వేలు బి హర్షిని,523 కు ఐదు వేలు పి సాయి సంజన,512 కు 3000 వేలు సృజన,507 కు రెండు వేలు గ్రామ సర్పంచ్ జలగం అరవిందరావు, ఉప సర్పంచ్ బిట్ల బాబు,చేతుల మీదుగా తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు నగదు పారితోషకాన్ని అందజేశారు. అనంతరం కొలనూరు పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో వరుసగా మూడవసారి హ్యాట్రిక్ 100% ఫలితాలు సాధించినందుకు తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు శాలువాతో సన్మానించి అభినందించారు.

## ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాల్లో మార్కులు సాధించి న విద్యార్థులకు సన్మానం




**వేములవాడ,ఏప్రిల్,30:- ప్రజాజ్యోతి.** ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలు లో అత్యధిక మార్కులు సాధించిన కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులకూ స్కూల్ యాజమాన్యం, టీచర్స్ శాలువా,పూల బుకే తో ఘనంగా సన్మానించారు అత్యధిక మార్కులు ఈ.వర్షిల్ 600 మార్కులు గాను 558 మార్కులు సాదించాడు పి.సాత్విక 553 మార్కులు సాధించారు బి.లీలా కృష్ణ 544 మార్కులు సాధించారు, ఎన్.సాయి కిరణ్538, సి హెచ్.సాయి పూజిత్ 535 మార్కులు సాధించడం జరిగిందని అలాగే 500 మార్కులు పైగా 19 మంది విద్యార్థులు సాధించారు అని, స్కూల్ లో చదివిన అందరూ విద్యార్థులు పాస్ అవ్వడం జరిగిందని 100 పర్సంటేజ్ రిజల్ట్స్ వచ్చింది అని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ యాజమాన్యం తెలియజేసింది పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకూకిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియ, స్కూల్ అడ్వైసర్ కృష్ణ చంద్, స్కూల్ టీచర్స్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల హక్కుల కోసం కొత్త శక్తి



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి-):** తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీగా మార్పుకు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలపడం విశేషంగా మారింది. ఈ పరిణామంపై పార్టీ నాయకుడు బండారి శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన గౌరవనీయురాలు కవితక్క ప్రారంభించిన ఈ సంస్థకు తక్షణమే కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు లభించడం పార్టీకి గొప్ప ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఇది తెలంగాణ ప్రజల ఆశయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెరుగుతున్న నిరుద్యోగం, సామాజిక అసమానతలు, సంక్షేమ పథకాల లోపాలు వంటి కీలక సమస్యలపై పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజల కోసం, ప్రజల హక్కుల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారుకవితక్క నాయకత్వంలో ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన ధృవీకరించారు. "ప్రజల కోసమే మా పోరాటం తెలంగాణ అభివృద్ధే మా లక్ష్యం అనే నినాదంతో టిఆర్ఎస్ పార్టీ ప్రజల్లోకి వెళ్లి విశ్వాసాన్ని సంపాదించుకునే దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు.



## బాధిత కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 30( ప్రజాజ్యోతి )**
ఆటో డ్రైవర్ శ్రీకాంత్ ఆత్మహత్య ఘటనలో బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిపై జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. సత్తు మల్లేష్ స్పందించారు.ఇంటి యజమాని 12 రోజుల తర్వాత మాత్రమే రావాలని చెప్పడంతో, మృతుడి భార్య తన ఇద్దరు చిన్నారులతో కలిసి స్మశాన వాటికలోనే తలదాచుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న డా. సత్తు మల్లేష్ వెంటనే సహాయం అందించారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న ఆయన, ఘటన వివరాలు తెలుసుకుని తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం పంపించారు.డా. సత్తు మల్లేష్ మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి తాను అండగా ఉంటానని తెలిపారు.

## గుండెపోటుతో కార్మికుడి మృతి



**వేములవాడ,ఏప్రిల్,30:ప్రజా-జ్యోతి.** వేములవాడ మున్సిపల్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న వేములవాడ పట్టణం సుభాష్ నగర్ కు చెందిన చింతల్ తాడెం లింగయ్య ఈరోజు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వెంటనే చేరుకుని, లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొని నివాళులర్పించారు.



## మంథనిలో మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళనం

**మంథని, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** మంథని పట్టణంలోని కళాశాల మైదానంలో "మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళనం" అశేష జనవాహిని మధ్య అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా హిందువులను ఏకం చేయాలనే ఏకైక లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు వేల సంఖ్యలో తరలివచ్చారు .ఈ సమ్మేళనంలో ప్రధాన వక్తగా విచ్చేసిన సామల కిరణ్ మాట్లాడుతూ వంద ఏళ్ల సంఘ ప్రయాణం దేశానికి ఒక దిక్సూచి అని, హిందూ సమాజం ఐక్యంగా ఉండాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మహిళా వక్త ఠాగూర్ తారభాయ్ ధర్మ పరిరక్షణలో మాతృమూర్తుల పాత్రను కొనియాడారు. శ్రీరామదాసి సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, సమ్మేళనం అధ్యక్షుడు కర్నె హరిబాబు, కార్యదర్శి నల్మాస్ ప్రభాకర్, ఉపాధ్యక్షులు కోరవేని రాజ్ కుమార్ వేదికపై ప్రసంగిస్తూ హిందూ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ చారిత్రాత్మక ఘట్టంలో సమితి సభ్యులు గర్రెపెల్లి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాస్, కనుకుంట్ల స్వామి, తూర్పాటి రాము, తోండ్ల సంతోష్, బొడ్డు సతీష్, మాడిశెట్టి సుదర్శన్, కొమురవెల్లి హరీష్, మాడిశెట్టి సురేందర్, చొప్పర రమేష్, కొండ తిరుపతి, రోడ్డ రాజేశ్వర్ రావు, దువ్వ తిరుపతయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో యువకులు చురుగ్గా పాల్గొన్నారు. జై శ్రీరామ్ నినాదాలతో మంత్రపురి ప్రాంతం మార్మోగంగా ఈ సమ్మేళనం హిందూ సమాజంలో సరికొత్త చైతన్యాన్ని నింపింది.

## 961 మార్కులతో మెరిసిన షైనీ మల్లారెడ్డిపల్లికి గర్వకారణం

**వీణవంక , ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రే షైనీ తన ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకుంది. ఇంటర్ బైపీసీ విభాగంలో 961 మార్కులు సాధించి మెరిసింది.ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐ సతీష్ ఆమెను ఘనంగా సన్మానించారు. శాలువాతో గౌరవించి అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే విద్యార్థులు గొప్ప విజయాలు సాధించగలరని పేర్కొన్నారు.షైనీ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు తెలిపారు. కుమార్తె విజయంపై తండ్రి సాయిలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆమె కృషి ఫలించిందని గర్వంగా తెలిపారు.ఈ విజయంతో మల్లారెడ్డిపల్లి గ్రామం గర్వపడుతోంది. షైనీ సాధించిన ఫలితం గ్రామానికి గౌరవం తెచ్చింది.



## రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన పారడైజ్ పాఠశాలవిద్యార్థులు




**కొత్తపల్లి , ఏప్రిల్ 30 (ప్రజా-జ్యోతి )** బుధవారం ప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన పారడైజ్ పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన SSC ఫలితాలలో రేకుర్తిలోని పారడైజ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ పి ఫాతిమా రెడ్డి గారు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు సాయిప్రేమ్ 591 షిప్ తమన్నా 586 ,అశ్విని 584 ,సాహిత్ 584 ,సుధీష్ణ 579, లక్ష్మి ప్రసన్న 578, స్ఫూర్తి రెడ్డి 574, నక్షత్ర 574, సానియా 573, జీషిత 570,. శ్రీదేవి 570 మొదలైన విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ పాతిమా రెడ్డి గారు తెలిపారు. పాఠశాలలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.